# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 08 మే, 2026 | పేజీలు : 06


## ఇవిఎం గోదాం పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నెలవారీగా తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను గురువారం జేసి బెన్షాలోమ్‌తో కలిసి ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జనగామ ఆర్డీవో గోపిరాం, తహశిల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరిండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి

### రైతు ను రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
### రాష్ట్ర స్థాయి రైతు మేళాలో
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే రైతులకు రుణమాఫీ చేశామని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి బోనస్ కూడా అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ విషయాలు తెలిసినా తెలియనట్టుగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయన రాజేందర్ రెడ్డి, నాగరాజు, ఆయా జిల్లాల కలెక్టర్లు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సౌరశక్తిపై అవగాహన

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇంధన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు వారము అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది.ఈసమావేశంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం సౌరవిద్యుత్ పంపుల వినియోగం పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో విద్యుత్ ఆధా సౌరశక్తి వినియోగం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు.ముఖ్యంగా సౌరవిద్యుత్ పంపుల ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గూడూరు సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ ఉపసర్పంచ్ చంటి స్వామి వార్డు సభ్యులు చీరబోయిన కుమార్ బిరం శ్రీపాల్‌రెడ్డి యాకయ్య వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఇన్‌చార్జ్ ఎంపీడివో సత్యనారాయణ ఎంపిఓ సత్యనారాయణ విద్యుత్ శాఖ అధికారులు కుమారస్వామి జె శ్రీనువాస్ లక్ష్మ ణ్ ప్రజాప్రతినిధులు రైతులు పాల్గోన్నారు.



## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి: సిపిఐ




**ప్రజాపక్షం/జనగామ:** జనగామ పట్టణ కేంద్రంలోని ఆర్టీసి చౌరస్తా వద్ద గురువారం బీజేపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ జనగామ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో సిలిండర్లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ పూర్తవడమే తడవుగా కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచుతూ దొడ్డి దారిన ప్రలపై పెనుభారం మోపటం ముమ్మాటికి ప్రజలకు ద్రోహం చేయటమే అన్నారు. అచ్చే దిన్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపి సామాన్యుడికి చచ్చే రోజులు తెచ్చిందని తక్షణమే పెంచిన ధరలను తగ్గించకపోతే ఈ ఉద్యమం ఢిల్లీ పీఠాన్ని కదిలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, అయిలయ్య, సుదర్శన్ , నగేష్, ఉప్పలయ్య, చంద్రయ్య, భాస్కర్, మహేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన సాగుతోనే రైతులకు ఉజ్వాల భవిష్యత్తు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన రంగం శరవేగంగా విస్తరిస్తోందని, భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నుముకగా నిలవబోతుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో ఆయిల్ ఫామ్, పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగా హాజరై మాట్లాడుతూ పెట్టుబడికి మూడు రెట్లు లాభం వచ్చే పంటల పట్ల రైతులు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న 1.17 లక్షల ఎకరాల ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని అదనంగా మరో 2.45 లక్షల ఎకరాలకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రైతులు సంప్రదాయ పంటల నుంచి లాభదాయకమైన ఉద్యాన పంటల వైపు మళ్లడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఏఎంసీ చైర్మన్లు శివరాజ్ యాదవ్, శ్వేత, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి, నాయకులు సిద్దారెడ్డి, రవి యాదవ్, శ్రీనివాస్, దయాకర్, సర్పంచ్ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.



# 12న టీజీఎడ్ సెట్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన టీజీఎడ్ సెట్ – 2026 ప్రవేశ పరీక్షను ఆన్లైన్ విధానంలో (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) మే 12వ తేదీన నిర్వహించనున్నట్లు టీజీఎడ్ సెట్ – 2026 కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష తెలంగాణ రాష్ట్రంలోని 16 ప్రాంతీయ కేంద్రాలలోని 59 పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లలో జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి సెషన్ ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. మే 7వ తేదీ వరకు మొత్తం 35,482 మంది అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు మే 8 మరియు 9 తేదీలలో రూ.5,000 అపరాధ రుసుముతో తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని తెలిపారు. అలాగే, టీజీఎడ్ సెట్ – 2026 హాల్ టికెట్లను మే 9వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి అధికారిక వెబ్‌సైట్ https://edcet.tgche.ac.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ తెలిపారు.

# గూడూరు పిఏసిఎస్ చైర్మన్‌గా లింగా రెడ్డి బాధ్యతల స్వీకారం



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) లో కోర్టు ఆదేశాల మేరకు పాత పాలకవర్గం పునరుద్ధరించబడడంతో గురువారం చల్ల లింగారెడ్డి మళ్లీ చైర్మన్‌గా వేం శ్రీనువాస్‌రెడ్డి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గోని నూతంగా బాధ్యతలు చేపట్టిన నాయకులను అభినందించారు. గత సంవత్సరం డిసెంబర్ 19న రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే దీనిపై పాలకవర్గ సభ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు ఈనెల 4న పాత పాలకవర్గాన్ని పునరుద్దరించాలని ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తీర్పుతో పాలక వర్గ సభ్యుల్లో ఆనందం వ్యక్తమవగా రైతు సంఘూల నాయకలు కూడా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ చల్ల లింగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా కృషి చేస్తామని చేప్పారు. పంట రుణాలు ఎరువులు సరఫరా ధాన్య కొనుగోలు రైతు సేవా కార్యక్రమాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సహకార సంఘూల అభివృద్ధికి పాలకవర్గం ఉన్నప్పుడే రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడి వారి హక్కల కోసం పోరాడుతామని సృష్టం చేశారు. వైస్ చైర్మన్ వేం శ్రీనువాస్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘూన్ని మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గుండెబోయిన మల్లేష్ మాదవ్ కత్తి కృష్ణ జైపాల్ బొప్పిడి ప్రేమలత నల్లమాస యాకయ్య నాయిని వెంకటరెడ్డి ధోనిక యాకాంబరం కందిక సంతోష్ ఎడ్ల రమేష్ బాలు నాయక్ పాల్గోన్నారు.

# సమస్యల వలయంలో సర్కారు ఆసుపత్రి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో సమస్యలకు నిలయంగా మారిందని, పట్టించుకునే నాథుడే కరువయ్యాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆరోపించారు. గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ స్థానిక జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిని సందర్శించి రోగుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జిల్లా పరిధిలోని వివిధ మారుమూల ప్రాంతాల నుండి పేద ప్రజలు 100 పడకల ఆస్పత్రికి వస్తే తమ ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని ఆశతో వస్తున్నారని, కానీ ఇక్కడ సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ఐదు రోజులుగా ఆస్పత్రి బాత్రూమ్‌లకు నీటి సరఫరా లేకపోవడం, మంచినీటి సమస్య, అట్లాగే పారిశుద్ధ్య లోపంతో దుర్గంధం వెదజల్లుతుందని ఆయన మండిపడ్డారు. సకాలంలో డాక్టర్లు సమయానికి రాకపోవడం, వచ్చినా రోగులను సరిగా పట్టించుకోవడంలేదని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో సరిపడా బెడ్లు లేకపోవడం, స్కానింగ్‌తో పాటు ఇతర వైద్య పరికరాలు పనిచేయకపోవడంతో ఆసుపత్రి మొత్తం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో ఆస్పత్రి మొత్తం పరిశీలించి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రెండు రోజులలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి శ్రీకాంత్, మడే సంతోష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాసంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం




**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గ్రామస్తుల భాగస్వామ్యంతో బాలవికాస సహకారతో ముత్తాపురం గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం అని సర్పంచ్ కుంజా స్వరూప అన్నారు గురువారం గ్రామ పంచాయతీ కార్యలయంలో గ్రామానికి చెందిన పలువురు సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై గ్రామ సర్పంచ్ కుంజ స్వరూప అధ్యక్షతన మినీ గ్రామ సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ బాలవికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలో కాక ముందు ఎనిమిది రాష్ట్రాల్లో పలు గ్రామాభివృద్ధి పథకాలు ప్రారంభించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి చేకూరుస్తుంది గ్రామాల అభివృద్ధి యెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గ్రామ పౌరులందరూ గ్రామాలలో మార్పు సాధ్యమవుతుందని సూచించారు గ్రామాలలో స్థిరమైన మార్పుకొరకు నాయకులంతా కలిసి చేస్తే సాధ్యమవుతుంది. గ్రామం ఆదర్వ గ్రామం మారలంటే నాయకులంతా ఐక్యమత్యంతో పార్టీలకు కులమత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి గ్రామం మనది భాద్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజల అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని మా గ్రామంలోని ప్రతి వీధిలో నుండి ఈ పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంక సంధ్య పంచాయతీ కార్యదర్శి లలిత వార్డు సభ్యులు సిబ్బంది అన్ని పార్టీల నాయకులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో వైభవంగా హనుమాన్ మహా శోభాయాత్ర



**ప్రజాపక్షం/ములుగు:** మండలంలోని మదనపల్లి గ్రామంలో హనుమాన్ దేవస్థానం నుండి ఆంజనేయ స్వామి మహా శోభాయాత్ర(నగర సంకీర్తన), అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలోని హనుమాన్ మాలాధారణ భక్తులు ఉదయం నాలుగు గంటలకు లేచి పూజా కార్యక్రమం చేసుకొని నగర సంకీర్తన ప్రారంభించారు. జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ పురవీధులు తిరుగుతూ రామనామం స్మరించుకుంటూ తిరుగుతుంటే గ్రామ మహిళలు హనుమాన్ భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామమంతటా రామనామంతో మారుమోగింది. అనంతరం భక్తులు గ్రామం సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో పసిడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి భక్తులు, గురుస్వాములు, కన్నెస్వాములు, గ్రామస్తులు, మహిళలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైస్ మిల్లర్స్ దోపిడీ



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల కేంద్రంలో గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు ప్రసాద్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న తరుగు సమస్యలను ప్రభుత్వం దృష్టిలో ఉన్నప్పటికీ మిల్లర్లను కనీసం అధికారులు మందలించకుండ నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే తీరా అమ్ముకునే సమయంలో ఐకెపి కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తానని ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పింది కానీ ఆచరణలో రైతులు అమ్ముకునే దగ్గర రైస్ మిల్లర్స్ క్వింటాలుకు 3 నుంచి 6 కిలోలు ధాన్యం కట్ చేస్తున్నారు ప్రభుత్వ నామ్స్ ప్రకారం రైతులు ధాన్యాన్ని ఇచ్చిన మిల్లర్స్ మాత్రం కటింగులు ఆపకుండా ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తూ రైతులనుమోసం చేస్తున్నారు. ఐకెపి లో కొన్ని కేంద్రాలలో రైతులు కటింగ్లకు అంగీకరిస్తేనే గన్ని బ్యాగ్స్ ఇస్తున్నారు. ఈ యొక్క కటింగులు వెంటనే ఆపాలని రైతులకు రసీదులు ఇవ్వాలని లేనియెడల భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జాగటి చిన్న ముత్యాలు నగేష్ చిరంజీవి పాల్గొన్నారు.

# కమలాపురంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం కమలాపురం గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములు, కమలాపురం గ్రామ పెద్దలు, హనుమాన్ భక్తులు గురువారం శోభాయాత్ర ఘనంగా ర్వహించారు. హనుమాన్ శోభయాత్ర ర్యాలీని భక్తఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. వంద మంది హనుమాన్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ ఆలయం నుండి పై సెంటర్, రామాలయం వరకు ర్యాలీ కొనసాగింది.ఈ శోభాయాత్రలో అన్ని పార్టీ ల నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా దారి పొడవునా భజనలు, డప్పు వాయిద్యాలు, కళాకారులచే నృత్యాలు, జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ మార్మోమోగాయి. భారీ ఎత్తున యువకులు బైక్‌లపై, కాషాయపు జెండాలతో ర్యాలీలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/కాటారం:** మండలంలోని కొత్తపల్లి ,రేగులగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ నాగరాజు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలోని గన్నీ బ్యాగుల లభ్యత,రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సమీప రైస్ మిల్లులకు ట్యాగింగ్ చేయడం అలాగే వేగగవంతంగా లోడింగ్ చేసి రవాణా చర్యలు సమర్థవంతంగా నిర్వహించాలనే దానిపై సంబందిత సిబ్బందికి సూచనలు చేసారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్నిచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం నిలువలు ఎక్కువ కాలం కేంద్రాలలో ఉండకుండా వేటనే రైస్‌మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# కుల సంఘూల జెఏసి జిల్లా చైర్మన్‌గా పికి కిరణ్

**ప్రజాపక్షం/కాటారం:** కుల సంఘూల జేఏసీ జిల్లా చైర్మెన్‌గా పీక కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం మండలకేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌజ్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, రజక, మాలమహానాడు, లంబాడి హక్కుల పోరాట సమితి, తెలంగాణ ప్రజాఫ్రంట్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, నేతకాని సంఘం కుల సంఘూల అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు ఈసందర్భంగా కుల సంఘూల జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా అజ్మీరా పూల్ సింగ్, కో కన్వీనర్లుగా కామగిరి రాజు, ఐత బాపు, సుంకరి మల్లేష్, వేమునూరి జక్కయ్య, ఆత్కూరి శ్రీధర్, శకినాల ప్రశాంత్, చంద్రగిరి వినోద్, వావిళ్ల సారయ్య, మడే కుమార్, పక్కల రాజబాబు, జక్కు శ్రావణ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నేటి నుంచి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ ఆధ్వర్యంలో వరంగల్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యూడిసిఏ సహకారంతో మే 8 నుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం అవుతుందని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు సమ్మర్ క్రికెట్ కోచింగ్ లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం క్యాంప్, క్రికెట్‌కు కావాల్సిన మెలుకువలు నేర్పుతున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా క్యాంపు ద్వారా క్రికెట్ మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో ఐపీఎల్, రంజి జాతీయ జట్టుకు ఆడే విధంగా క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాల్సిందిగా మీ అజయ్ సారథి రెడ్డి సూచించారు. ఇతర వివరాలకు అసోసియేషన్ చీఫ్ కోచ్ మెతుకు కుమార్, 9885267524 బి, సాద్విత్ రెడ్డీ 9848338036 కు సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపారు.

## ఉపాధి కూలీలకు అవగాహన

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** ఉపాధి హామి పథకంలో కూలీలకు మేజర్‌మెంటు విధానం చేసిన పనికి తగిన వేతనం పొందేందుకు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపూరం గ్రామ పంచాయితి ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు . ఈసందర్భంగా గ్రామ సర్పంచు ఓరుగంటి మాధురిరాజు మాట్లాడుతూ ఉపాధి హామి పథకంలో పాటించాల్సిన నిబంధనలు పనికి తగ్గ వేతనంపై కూలీలకు అనుమానం పడవద్దన్నారు . ఉపాధి కూలీలకు న్యాయమైన వేతనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ,పనీ తీరులో కూలీలు పారదర్శికత కలిగి ఉండాన్నారు . ఉపాధి హామి పనుల్లో కూలీల హక్కులు ,బాద్యతలు వేతన చెల్లింపులపై స్పష్టత కలిగి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రామారావు ,ఫీల్డ్ అసిస్టేంట్ తోట సుమన్ తదితరులు పాల్గోన్నారు .

## రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/రాయపర్తి:**రైతులకు నాణ్యమన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఈ కుంట శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో పిఎం సూర్య ఘర్, సోలార్ కరెంట్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని అన్నారు. రైతులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌ను అందించడమే తమ లక్ష్యమన్నారు. పిఎం సూర్య ఘర్ పథకంపై ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని అన్నారు. సౌర విద్యుత్‌తో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే సహింద్ర బిక్షపతి, మండల వ్యవసాయాధికారి వీరభద్రం, ముజఫర్, సబ్ ఇంజనీర్ విక్రమ్, రవీందర్, కిషన్, వెంకన్న, రవీందర్, అన్‌మ్యాన్డ్ సిబ్బంది, ఆర్టిజన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎదిగిన నెక్కొండ యువకుడు

### డిజిపిని కలిసి అభినందించిన డాక్టర్ గటిక విజయ్ కుమార్

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు, ఐ న్యూస్ ఎడిటోరియల్ డైరెక్టర్, తెలంగాణ బిసి జేఏసి కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర హెయిర్ కట్టర్స్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ తెలంగాణ నూతన డిజిపి సివి ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిజాయితీ, క్రమశిక్షణ, మానవత్వం కలగలిసిన మంచి అధికారిగా పేరుగాంచిన సివి ఆనంద్ నాయకత్వంలో తెలంగాణ పోలీస్ శాఖ మరింత ప్రజా స్నేహంగా, సంస్కరణల దిశగా ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు భద్రత, పారదర్శక పాలన అందించడంలో ఆయన కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. క్కొండ ప్రాతానికి చెందిన యువకుడు రాష్ట్ర స్థాయిలో ఎదగడం గర్వకారణమని, యువతకు గటిక విజయ్ కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదు

### మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, కాంగ్రెస్, బిజెపి ప్రజా ప్రతినిధుల వైఫల్యాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ప్రాంగణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రస్తుత పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మే 6వ తేదీతో మేయర్, కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 30 నెలల కాలంలో జరిగిన ప్రతి తప్పును ప్రశ్నిస్తామని నరేందర్ స్పష్టం చేశారు. తప్పు చేసిన ప్రజా ప్రతినిధులను, అధికారులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని హెచ్చరించారు. కార్పొరేషన్‌లో కమీషన్ల దందా పరాకాష్టకు చేరిందని ఆయన ఆరోపించారు. కొందరు నేతలకు 6 లక్కీ నంబర్ అయితే 6 శాతం, మరికొందరికి 9లక్కీ నంబర్ అయితే 9 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. చివరకు బదిలీల కోసం కూడా కమీషన్లు అడుగుతున్న దౌర్భాగ్య స్థితి నెలకొందని ఆయన ఎద్దేవా చేశారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి, మాస్టర్ ప్లాన్ పేరుతో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. తమకు నచ్చని వారి భూములను గ్రీన్‌జోన్లలో పెట్టడం, నచ్చిన వారి కోసం రోడ్ల అలైన్‌మెంట్లు మార్చడం వంటి అక్రమాలకు పాల్పడ్డారని, వీటన్నింటికీ తగిన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ప్రజలను పీల్చి తిన్న వారెవరిని వదిలి పెట్టబోమని, త్వరలోనే అన్ని నిజాలను ప్రజల ముందు ఉంచుతామని నరేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎనుమాముల మాజీ మార్కెట్ చైర్మన్ తుమికి రమేష్ బాబు, మాజీ కుడా డైరెక్టర్ మొడం ప్రవీణ్, ప్రస్తుత ఇన్‌చార్జిలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి

### ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్



**ప్రజాపక్షం / నర్సంపేట :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్, ఎం సి పి ఐ(యు) వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాడని, మే 12 రోజున నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో శత జయంతి వార్షికోత్సవ ముగింపు సభ ను విజయవంతం చేయాలని ఎంసిపిఐ( యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. నర్సంపేటలోని ఎంసిపిఐ కార్యాలయం ఓంకార్ భవన్‌లో వారి శత జయంతి ముగింపు సభకు సంబంధించిన వారు పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓంకార్ సాయుధ పోరాట విరమణ తర్వాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నేతగా వరంగల్ జిల్లా నర్సంపేట ఏరియాను కేంద్రంగా చేసుకొని సాగించిన పోరాటాల ఫలితంగా 1972లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా అసెంబ్లీకి నర్సంపేట ప్రజలు పంపించారని, 1972 నుంచి 1994 వరకు వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించితే చట్ట సభలను పోరాట వేదికగా మలుచుకొని అణగారిని వర్గాలకు ఎలా అండగా ఉండాలో ఆచరించి చూపిన కారణంగా ప్రజల చే అసెంబ్లీ టైగర్ గా పిలువబడ్డాడన్నారు. ఓంకార్ కమ్యూనిస్టుల ఐక్యతతో పాటు సామాజిక న్యాయం కోసం కూడా 1986 ను ంచి రాజీలేని పోరాటాలు కొనసాగించారని ఈ దేశం కుల వ్యవస్థలో బంధించబడిందని, ఆ కుల వ్యవస్థను నిర్మూలన చేయాలంటే వర్గ పోరాటాలతో పాటు సామాజిక పోరాటా లు అత్యంత అవసరం అని 1999లో మహాజన ఫ్రంట్ ని ర్మాణం చేశారని దాని అభివృద్ధి స్వరూపమే నేటి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ అని అన్నారు. దోపిడి రహిత సమాజం కోసం వారి జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు ఓంకార్ శతజయంతి ముగింపు సభకు వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, నాగల్లి కొమురయ్య, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

### బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం / నర్సంపేట :** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల 10న జరిగే బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారని, ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలను, ఎస్సీ, ఎస్టీ ప్రజలను, దక్షిణాది రాష్ట్రాలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ సభఅని, పార్లమెంట్‌లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా పని చేసిన కాంగ్రెస్ విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణలో 6 గ్యారెంటీల పేరుతో మోసం చేసి, రైతులను, మహిళలను, నిరుద్యోగులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని, బీజేపీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని చాటిచెప్పేందుకే ఈ సభలని, ప్రధాని మోదీ తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ , కేంద్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ నాయకులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, నియోజకవర్గం బిజెపి నాయకులు జూలూరి మనీష్ గౌడ్ , వనపర్తి మల్లయ్య, కోమల్ రెడ్డి, పాలడుగుల జీవన్ , నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్ , నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ , దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ , ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్ , చెన్నారావుపేట మండలం అధ్యక్షులు శేఖర్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్ , భాషా బోయిన రాజు , అచ్చ దయాకర్ ,కొంకిసా విగ్నేష్ గౌడ్ . వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



**ప్రజాపక్షం/రాయపర్తి:**పాలకుర్తి ఎంఎల్ఏ యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కోలన్‌పల్లి, ఆరేగూడెం గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. కోలన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టిఎం కృష్ణమాచార్యులు, , ప్రధాన కార్యదర్శిగా గజ్జి శ్రీనివాస్, కొంద్ర వెంకన్న, ఆరేగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కె కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమాభివృద్ధి పథకాలాన్ని అన్ని వర్గాల వారు ప్రజలకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, జక్కుల వెంకట్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, వల్లపు కుమార్, ఉళ్ళేంగుల యాదగిరి, కోలన్‌పల్లి గ్రామం సర్పంచ్ వంగాల ఎల్లమ్మ, మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్, కొమ్ము రాజు, గబ్బేట బాబు, చెవ్వ కాశీనాథం, పాల్వంచ కోటేశ్వరరావు, గుగులోత్ యాకుబ్, బెల్లి రాజు, పీరాని ప్రవీణ్, మండలాధ్యక్షుడు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మండల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మక్కలు కొనుగోలు ప్రభుత్వ జాప్యంపై రైతుల ఆగ్రహం



**ప్రజాపక్షం / నల్లబెల్లి :**రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను ప్రభుత్వం జాప్యం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తు ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిరసన ,రాస్తారోకో చేశారు . గురువారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మక్కల నిల్వలు ,ట్రాక్టర్లు ,డిసిఎంలలో వచ్చిన మక్కలు దిగుమతి కాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు . గత రెండు రోజులుగా హమాలీలు లేక మక్కలు దిగమతి కావడం లేదని రైతులు అరోపిస్తు ,అధికారుల తీరుపై మండిపడుతు రోడ్డుపైనే మక్కలను తగుల బెట్టారు . ఈ సందర్భంగా ఎంసిపిఐయు నాయకులు దామ సాంబయ్య ,మార్త నాగరాజ్లు రైతులకు మద్దతు తెలుపుతు ప్రభుత్వం వెంటనే మక్కల దిగుమతులు ,కొనుగోలు ప్రక్రియను వెగవంతం చేయ్యాలని డిమాండ్ చేశారు .

## బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మల యాకయ్య, కుమార్ తల్లి నిమ్మల లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్స్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, పుల్ల ఎల్లగౌడ్, సోమన్న, నేరెళ్ల రాములు, కర్ర ప్రవీణ్ రెడ్డి, దేవేందర్, సురేష్, కలరావు, జనార్ధన్, యుగేందర్, రాజు, వరుణ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు ఉలిక్కి పడుతున్నారు

**తిట్ల పురాణానికి ఆద్యుడు సిఎం రేవంత్ రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ఆరూరి రమేష్**



**ప్రజాపక్షం/హనుమకొండ :** తిట్ల పురాణానికి ఆధ్యుడు సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి తాటికొండ రాజయ్య విమర్శలు గుప్పించారు. హనుమకొండ లోని బీఆర్ఎస్ కా ర్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో కన్స్ స్ట్రక్షన్ లేదు కేవలం డిస్ట్రక్షన్ మాత్రమే ఉందన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి 60 సార్లు పోయి ఒక్క రూపాయి అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతు బంధు లాంటి పథకం దేశంలో ఎక్కడా లేదు. దేశంలో వ్యవసాయాన్ని పండగలా మార్చింది కేసీఆర్ అన్నారు. ప్రాజెక్టులు, వ్యవసాయం మీద ఏ ఒక్క స మీక్ష లేదన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే హక్కు మాకు ఉందన్నారు. మానవీయ కోణంలో ఈ ప్రభుత్వం పని చే యడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాలు కాకుండా కూల్చివేతలు చేస్తోందన్నారు. క్యాబినేట్ మం త్రులు అందరు కలిసి వచ్చి దేవాదుల పంపు హౌజ్ ను ప్రా రంభించ లేకపోయారన్నారు. తెలంగాణను తిరోగమనంలోకి కాంగ్రెస్ తీసుకెళ్తొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎ మ్మెల్యేలు ఉలిక్కిపడుతున్నారన్నారు. మంత్రి పదవుల కోసం ఎక్కువ తక్కువ మాట్లాడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలెప్పుడు అని అడిగితే.. ఇష్టం వచ్చినట్టు మా ట్లాడుతున్నారని విమర్శించారు. పాలన తెలియదా, మే ము ఏమైనా హౌలగాళ్ళమా అని నాడు రేవంత్ రెడ్డి అనలే దా అని ప్రశ్నించారు. మీకు అసలు వ్యవసాయం గురించి తెలుసా, రైతు జీవితాలకు భరోసా ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వంది అన్నారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కల్లాల దగ్గర పంటలను కొంటున్నాము అంటున్నారు. కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందిపడుతున్న మాట వాస్తవం కాదా అన్నారు. ఇంకా పోలీసు అనుకుంటున్నావా అని ఎద్దేవా చేశారు. మా నాయకుడికి థర్డ్ డిగ్రీ ఇస్తా అంటావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటల మీద పెట్టిన శ్రద్ధ చేతల మీద చూపండన్నారు. . కానీ కేసీఆర్ రైతులు అడగకుండానే రైతు బంధు ఇచ్చారన్నారు. మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిన్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రైతు సంగ్రామ సదస్సు విజయవంతం అయ్యిందన్నారు. రైతు సంగ్రామ సదస్సుకి పోటీ సభలు పెడితే అవి ఫెయిల్ అయ్యాయన్నారు. రైతులకు ఇస్తామని అన్న ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, చింతల యాదగిరి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, రామ్మూర్తి, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, పానుగంటి శ్రీధర్, బండి రజినీకుమార్, రవీందర్ రావు, గంద్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, మూటిక రాజు, కోటేశ్వర్ రావు, పులి విక్రమ్, వీపీ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్నేహిత్, పున్నం చందర్, అప్జల్, పాల్గొన్నారు.

## మాట్ల రమేష్‌కు సన్మానం

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి మాట్ల రమేష్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించి నందుకుగాను పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శాలువాలతో సత్కరించారు. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూనివర్సిటి ఎంప్లాయిస్ జాతీయ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్, పుల్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ శనిగరపు సమ్మయ్య, వార్డు సభ్యులు పుల ఐలయ్య, పుల్ల వినోద్, పుల్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఝాన్సిరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని పలు గ్రామాలలో విషాద ఘటనలు చోటు చేసుకోవడంతో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన వడ్డెర సంఘం అధ్యక్షులు వెంకటయ్య భార్య మృతి చెందగా, గిర్ని తండా గ్రామ పంచాయితికి చెందిన 7వ వార్డు సభ్యులు రాజేష్ నాయక్ తల్లి మృతిచెందగా, రామేశ్వరం గ్రామానికి చెందిన సర్పంచ్ తాత మృతిచెందగా, ఇతర కుటుంబాలను ఆమె పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి ఫ్యాన్లు పంపిణీ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** తమ పెళ్లి రోజును ఆడంబరాలకు పోకుండా సామాజిక స్పృహతో జరుపుకుని అందె యాకయ్య సుజాత దంపతులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి 10 ఫ్యాన్లను విరాళంగా అందజేసి తమ గొప్ప మనస్సును చాటుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి సమక్షంలో, మండల అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పా ల్గొన్నారు.

## 12న నర్సంపేటలో ఓంకార్ శతజయంతి ముగింపు బహిరంగ సభ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజా సంక్షేమం పేరుతో వినాశనకర విధానాలను అమలు చేస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న పాలకులకు కమ్యూనిస్టు, వామపక్ష సామాజిక శక్తుల ఐక్యతే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హ oస రెడ్డి అన్నారు. ఈ క్రమంలో ఈనెల 12న నర్సంపేటలో జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రచార ఆర్భాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని పత్తి పంట దెబ్బతిని దిగుబడి లేక అప్పుల పాలైన రైతాంగం జిల్లాలో లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంటను పండించి మార్కెట్లో అమ్ముదామంటే కనీస మద్ద తు ధర రాని పరిస్థితి నెలకొన్నదని ప్రభుత్వం అరకొరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయకుం డా కాలయాపన చేస్తూ పరోక్షంగా ప్రైవేటు వ్యాపారులకు దళారులకు వత్తాసు పలుకుతూ అమ్ముకునే విధంగా చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకోసం కమ్యూనిస్టులు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యం కావాలని, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ బలంగా కోరుకున్నాడని ఆ క్రమంలో తన వంతు ప్రయత్నాన్ని నిరంతరం కొనసాగించాడని వారి ఆశయాలను ముందు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను మే 12న నర్సంపేట పట్టణంలోని సిటిజెన్ క్లబ్ ఆవరణలో జరుపుతున్నట్లు దీనికి పార్టీ జాతీయ రాష్ట్ర నాయకత్వం వివిధ కమ్యూనిస్టు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు హాజరై ప్రసంగిస్తారని కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున కర్ర రాజిరెడ్డి, మాస్ సావిత్రి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీపురు ఓధయ్య,జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు పార్టీ నాయకులు అన్న పైన ప్రేమలత, కళావతి సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన యువతకు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అదికారి కె కోదండ రాములు గురువారం ఒక ప్రకటలో తెలిపారు. 50కి పైగా ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించన్నుట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా, ములుగు, భూపాలపల్లి యువత ఈనెల 8న హన్మకొండ లోని బాల సముద్రం, కొత్త బస్టాండ్ సమీపం లోని కాళోజి కళాక్షేత్రంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 91825 52593 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి ప్రదీప్ రెడ్డి రూ. 10వేల విరాళం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మ ండలంలోని వంగపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పింగిలి ప్ర దీప్ రెడ్డి రూ. 10వేల 116 విరాళాన్ని కమి టీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో ప్రదీప్ రెడ్డికి కమిటీ సభ్యులతో పాటు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కోరుతున్నానని తెలిపారు.

## యుపిఎస్‌సి సిసాట్ 2026 ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/జనగామ :** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమ శాఖ, హైధరాబాద్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సీసాట్ 2026 పరీక్షకు సంబంధించి 202627 విద్యాసంవత్సరానికి మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు యూపీఎస్సీ సీసాట్ 2026 ప్రవేశ పరీక్ష కోసం ఈనెల 7వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిఎస్‌సి చైర్మన్‌గా పూర్ణచందర్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల విషయంలో హైకోర్టు వెలువరించిన కీలక తీర్పుతో బచ్చన్నపేట సొసైటీలో మళ్లీ పాత పాలకవర్గం కొలువుదీరింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాత సొసైటీలను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బిఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో హైకోర్ట్‌ను ఆశ్రయించగా, న్యాయస్థానం పాత పాలకవర్గాలనే కొనసాగించాలనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పర్సన్ ఇన్‌చార్జి నీవోను ఉపసంహరించుకోవడంతో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వారి పాలకవర్గం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. వేముల లక్ష్మ ణ్ గౌడ్, బాలచందర్, శ్రీనివాస్, పరభాకర్ డైరక్టర్లుగా, బాలస్వామి సీఈవోగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన పాత సొసైటీలు మళ్లీ పునరుద్ధరించబడుతున్నాయి.

## చిన్న జీవితాలకు పెద్ద ఆపద...

**క్యాన్సర్ తో పోరాడుతున్న మౌనిక**

**ఆదుకోవాలని దంపతుల వేడుకోలు**



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్‌కు చెందిన మధుసూదన్, మౌనిక దంపతులది ఇద్దరు పిల్లలతో సాగిపోతున్న చిన్న ప్రపంచం. ఇద్దరూ ప్రైవేటు ఉద్యోగులుగా పని చేస్తూ నెట్టుకొస్తున్న జీవితాల్లో పెద్ద కుదుపు. అనూహ్యంగా మౌనిక(32) కు క్యాన్సర్ మహమ్మారి ఆవహించింది. లక్షలు ఖర్చు అయ్యే ఈ వ్యాధితో పోరాడుతూ ఆర్థికంగా, మానసికంగా ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నది. ప్రస్తుతం మౌనిక హైద్రాబాద్‌లోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నది.క్యాన్సర్ మూడవ స్టేజ్‌లో ఉండడం వల్ల లక్షల్లో ఖర్చు చెయ్యాల్సి వస్తున్నది. ఇద్దరు పిల్లల పోషణ, మౌనిక ఆరోగ్య పరిస్థితి తో మధుసూదన్ తప్పని పరిస్థితి లో సహాయం కోసం అర్థిస్తున్నారు. వారికి ఎలాంటి ఆర్థిక ఆధారం లేకపోవడం వల్ల దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక చిన్న సాయం కుటుంబాన్ని నిలబెడుతుంది. కాబట్టి సహాయం చెయ్యాలి అనుకునే వారు మధుసూదన్ 9398711733 కి ఫోన్ పే లేదా గూగుల్ పే చెయ్యాలని వేడుకుంటున్నారు.

## జనగణనపై అవగాహనకు రన్, వాక్ మారథాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగణపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు మే 8న ఉదయం 6 గంటలకు ఐడిఒసి కార్యాలయం నుంచి నెహ్రూ పార్క్ వరకు జనగణన అవగాహన రన్, వాక్, మారథాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, చార్జ్ అధికారులు, ఆర్డీవోలు, తహశిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఇఒలు, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, ఐడిఒసి సిబ్బంది పాల్గొననున్నారని తెలిపారు.

## శ్రీగురుపీఠంలో భక్తుల తాకిడి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలోని శ్రీగురుపీఠంలో గురువారం పురస్కరించుకొని శ్రీసాయినాథుడిని దర్శనార్థం భక్తుల తాకిడి పెరిగింది. ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ, శాస్త్రులశ్రీహర్షల ఆధ్వర్యంలో ఉదయం 6గంటలకు కాకడ హారతి నిర్వహించారు. అనంతరం దత్తాత్రెయ మహాస్వామి పంచాయతనం ఉత్సవ మూర్తులకు మహాన్యాస పూర్వక అభిషేకం, శతనామార్చన నివేదనతో హారతి సమర్పించారు. ప్ర తీ గురువారంలాగే శ్రీగురుపీఠంలో భ్రక్తుల కు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగొని సూర్యంకుమార్‌గౌడ్ ఉమారాణి, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, కొండల్, కుమ్మరి శ్రీకాంత్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ పాలకవర్గం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**హైకోర్టు ఉత్తర్వులతో జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాలతో అల్లాదుర్గం పిఎసిఎస్ పాలకవర్గం గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. చైరమన్ సేరి దుర్గారెడ్డి, వైస్ చైర్మన్ బాన్సువాడ ప్రమీల మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చే శారు. బిఆర్ఎస్ నాయకులు మరి వెల్లి కృష్ణ వా రికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు,ఇప్ప రమేష్, లక్ష్మయ్య, చెన్నప్ప, పిఎసిఎస్ సిబ్బంది శివ గౌడ్, నాగయ్య సాయిబాబా, ఉ న్నారు.

### గంజాయి రవాణాపై గట్టి నిఘా

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్( డిటిఎఫ్) సీఐ గోపాల్ నాయక్ తెలిపారు. అల్లాదుర్గం మండల పరిధిలోని ఐబి చౌరస్తా లో గురువారం జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీ నిర్వహించారు. సందర్భంగా గంజాయి, డ్రగ్స్ పై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిగా చేపడుతుందని, గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాంకేతికత సాయంతో గంజాయి సాగు ధ్వంసం చేస్తున్నామని, గంజాయి సాగు చేసిన రవాణా చేసిన చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

## పిల్లికోటల్ కుంటలో పడి ఇద్దరు మృతి

**ప్రజాపక్షం/మెదక్ :** సరదాగా చేపలు పట్టేందుకు వెళ్లిన బాలుడు కుంటలో మునిగి చనిపోగా, అతన్ని కాపాడేందుకు వెళ్లిన వ్యక్తి సైతం మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా కేంద్రంలోని పిల్లికోటల్ లో ఇవాళ చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన నవదీప్(11) పిల్లికోటల్ లో ఉంటున్న బందువుల ఇంటికి వచ్చాడు. అక్కడి పిల్లలతో కలిసి కుమ్మరికంటలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో నవదీప్ నీటిలో పడి పోయాడు అక్కడే బహరూభమికి వచ్చిన యాదగిరి(38) గమనించి బాలున్ని కాపాడేందుకు కుంటలో దూ కాడు. ఇద్దరూ నీటిలో మునిగి చనిపోయా రు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

ధాన్యం త్వరగా లోడింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని,త్వరితగతిన ధాన్యం లోడింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. గురువారం సాయంత్రం తోర్నాల,ఇర్కోడ్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందరభంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని కోనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం కొనుగోళ్లు సజవుగా సాగుతున్నాయన్నారు.ఎఎంసిలో మక్కలు, వరిధాన్యం ఒకే సారి రావటంతో కొనుగోళ్లు ఆలస్యఅవుతుందున్నారు. గ్రామాల్లో ఐకెపి ప్యాక్స్, సెంటర్లలో కొనుగోలు వేగవంతంగా జరుగుతుందన్నారు. తేమశాతం రాగానే తాలు తీసిన వెంటనే గన్నీలో నింపి లోడింగ్ చేయాలని, తాలు తీయకుండ ధాన్యం కొనుగోలు జిల్లాలో ఎక్కడ జరుగలేదన్నారు. అక్కడక్కడవస్తున్న వార్తలు అవాస్తవం అన్నారు.తాలు తీస్తేనే ధాన్యానికి మంచి రేటు వస్తుందని మిల్లులో కూడ దిగుమతిలో జాప్యం జరగదన్నారు. తేమశాతం వచ్చిన ధాన్యం లోడ్ చేసేందుకు సరిపడు లారీలు పంపించాలని రైతులు కోరగా ఉదయం పంపిస్తామని హమాలీలు ఎక్కువ మందిని పెట్టుకొని తేమశాతం ఎక్కువ కాగానే ధాన్యం మొత్తం లిఫ్ట్ చేయాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.ఎక్కడ లారీల కొరత లేదని జిల్లా మొత్తం ఒకేసారి ధాన్యం రావటంతో అన్ని సెంటర్లకు లారీలు పంపించటం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకుఏలాంటి కలుగకుండ ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులు సంయమనం పాటించాలన్నారు.

# నందగోకులం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు సర్ జీన్ హేనరీ డునాంట్ బర్త్ డే సందర్భంగా వరల్డ్ రెడ్ క్రాస్ డే ఉత్సవాన్ని శుక్రవారం జరుపుకోవడం జరుగుతుందని ఇండియన్ రెడ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి జి శ్రీనివాస శర్మ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా మన వ్యవస్థాపకులు సర్ జీర్ హేనరీ డునాంట్ నివాళులు అర్పించిన తర్వాత సేవా కార్యక్రమం చేసుకోవడం జరుగుతుందన్నారు. 8 వ తేదీ శుక్రవారం 9:30 గంటలకు మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటా హాస్పిటల్స్, (సూరారం) మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, అలాగే ఉచిత మందుల పంపిణీ నూతన గ్రామపంచాయతీ భవనము నందగోకులం గ్రామంలో చేపట్టడం జరుగుతుందనీ వివరించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నంద గోకులం గ్రామ సర్పంచ్ లయన్ పి భాను ప్రకాష్ రెడ్డి కోదిక మేరకు వారి ఆధ్వర్యంలో నందగోకులం గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని రెడ్ క్రాస్, లయన్స్ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని, ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు జీకేఎస్ఎస్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం



**ప్రజాపక్షం/రామాయంపేట:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) పథకం అమలు మరియు గొర్రెల కాపారుల సంక్షేమమే ద్యేయంగా హైద్రాబాద్‌లో శుక్రవారం 8వ తేదిన గొర్రెల కాపారుల సంక్షేమ సంఘం అద్వర్యంలో రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆసంఘం జిల్లా అద్యక్షులు ఊడెం దేవరాజ్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రెల కాపారుల సంక్షేమ అభివృద్దికి తోడ్పడే ఈపథకంపై సమగ్రంగా చర్చించి క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే ఈసమావేశం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర అద్యక్షులు పోచబోయిన శ్రీహరియాదవ్, ప్రదాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిద జిల్లాల అద్యక్షులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. హైద్రాబాద్ బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాణ కేంద్రంలో ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంబం అవుతుందని జిల్లాలోని యాదవ సంఘం నాయకులు, గొర్రెల పెంపకం దారులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పిఎం సూర్యఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఇంటికి,వ్యవసాయ బావుల వద్ద సరిపడా విద్యుత్‌ను వాడుకోగా మిగిలన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న పిఎం సూర్య యోజన,పిఎం కుసుమ్ యోజనను గృహ వినియోగదారులు,రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట అర్బన్ మండల విద్యుత్‌శాఖ ఎఇ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' రైతు వారోత్సవాలలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో ప్రజలకు,రైతులకు పిఎం సూర్య యోజన,పిఎం కుసుమ్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపు,సౌరశక్తి వినియోగం,రైతులకు అదనపు ఆదాయం కల్పించడమే పథకాల ముఖ్య ఉద్దేశమన్నారు. పిఎం సూర్య ఘర్ యోజనలో ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేందుకు కేంత్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని,దీని ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో కరెంటు బిల్లులు ఆదా అవడమే కాకుండా అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను విక్రయించడం ద్వారా ఆదాయం లభిస్తుందన్నారు. పిఎం కుసుమ్ యోజనలో భాఘంగా రైతులకు సబ్సిడీపై సౌరశక్తి ఆధారిత వ్యవసాయ మోటర్లు అందించడం జరుగుతుందనాన్నరు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ శ్రీలత,ఇంచార్జ్ సర్పంచ్ కిష్టయ్య,ఎఒ శ్రీనాథ్,ఎఇఒలు,రైతులు పాల్గోన్నారు.

## అత్యవసరం ఉంటేనే బయటికి రావాలి: వైద్య అధికారి వికాస్

**ప్రజాపక్షం/రేగోడు :**మెదక్ జిల్లాలో రేగోడ్ గురువారం ప్రజలకు అత్యధికంగా ఉష్ణోగ్రత ఉందనివైద్య అధికారి వికాస్ శ్వేత ఉదయం 11నుడి సాంయత్రము 4గటల వరకు చిన్న పిలల్లను బయటకి పంపియొద్దని అన్నారు అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని సూచించారు బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు వడదెబ్బ తలగకుండా తలకు తెల్లని టవల్ ధరించుకొని సీసాలో నీరు తెల్లని దుస్తులను ధరించుకొని బయటకు రావాలని అన్నారు అకస్మాత్తుగా కింద పడిపోతే108 ఫోన్ చేయాలని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రావాలన్ని తడ్డిబడ్డతో తుడువాలని అన్నారు

## జూదంపై టాస్క్‌ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండలం పరిధిలోని అన్నారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఇద్దరినీ పట్టుకున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఇద్దరిని అదుపులోకి తీసుకుని నగదు, సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టైన వారిలో దర్శనం రాజు (32), దర్శనం వినోద్‌కుమార్ (29)లు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8,500 నగదు, రెండు సెల్‌ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలో జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందన్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సమన్వయంతో నిరంతరం దాడులు నిర్వహిస్తునామన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## సోలార్ పంప్ సెట్లపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్యామ్ ఆధ్వర్యంలో పీఎం కుసుమ్ పథకం కింద వ్యవసాయ సోలార్ పంప్ సెట్లపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీ, విద్యుత్ ఆదా, అదనపు అదాయం, రైతులకు అవసరమైన అర్హతలు, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం గురించి వివరించారు. సోలార్ పంప్ సెట్ల వినియోగంతో విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికరి నాగం కృష్ణ వ్యవసాయ యాంత్రికరణ పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెరుమాళ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులతో పదవి బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్

**ప్రజాపక్షం/రేగోడ్ :**హైకోర్టు ఉత్తర్వులతో జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాలతో రేగోడ్ పిఎసిఎస్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. చైర్మన్‌రాజు యాదవ్, వైస్ చైర్మన్ రాధకిషన్,డైరెక్టర్లు, రాములు,సాయ గౌడ్, సంగయ్య, టిక్యా నాయక్, బుజ్జి బాయ, ధర్మ నాయక్, మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. వారికి శాలువాతో సన్మానించారు బిఆర్ఎస్ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, చౌదర్ పల్లి సర్పంచ్ సురేందర్, ఎంపీటీసీ నర్సింలు,ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

# మక్కల కొనుగోలులో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం / వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం పండించిన ప్రతి గింజ కొంటామని చెప్పినప్పటికీ మొక్కజొన్నల కొనుగోలులో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య విమర్శించారు. సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్‌లోని ఎనుమాముల మార్కెటును సందర్శించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ మొక్కజొన్నల అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్న ఆచరణ గడప దాటలేదు అని విమర్శించారు. రైతుల కొనుగోలు కేంద్రాల్లో వారాల కొద్ది పడిగాపులు పడుతున్నారని మొదటి తూకం పెట్టిన రైతులకు కూడా నేటికీ డబ్బులు రాలేదని ఇది చాలా దారుణం అని అన్నారు. కొనుగోలు వెంటనే చేసి రైతులను ఆదుకోవాలని ప్రతి 2000 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తూకం వేసిన వారం రోజుల్లో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, మున్యాల సాయిలు, బోళ్ల సాంబయ్య, ఆరూరి కుమార్, రత్నమాల, బషీర్, దుర్గయ్య, ఏరా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టిజిఎన్‌పిడిసియల్‌లో “వన్ మినిట్ రూల్”

సిబ్బంది భద్రతకు మరింత బలమైన చర్యలు

ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యుత్ రంగంలో పని చేసే సిబ్బంది భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత నిస్తూ, తెల ంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లో “వన్ మి నిట్ రూల్” అనే ప్రత్యేక భద్రతా విధా నాన్ని అమలు చేస్తున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ నియమం ద్వారా ప్రతి పనికి ముందుగా కేవలం ఒక నిమి షం సమయం కేటా యించి అవసరమైన భద్రతా చర్యలను పరిశీలించడం తప్పనిసరి చేయబడిందని పేర్కొన్నా రు.“వన్ మినిట్ రూల్” అంటే ఏమిటి? క్షేత్ర స్థాయిలో పనిని ప్రారం భించే ముందు సిబ్బంది ఒక్క నిమిషం పాటు ఆగి, అన్ని భద్రతా ప్రమాణాలు సరిగా ఉన్నాయా అనే వి షయాన్ని నిర్ధారించుకోవడం ఈ నియమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున, ఈ ఒక నిమిషం సమయం ప్రాణాలను కాపాడగలదన్నారు. పనికి ముందుగా తప్పనిసరిగా చెక్ చేయాల్సిన అంశాలలో లైన్ క్లియర్ పొందినమా?, ఇండక్షన్ టెస్టర్‌తో లైన్‌లో విద్యుత్ లేదని నిర్ధారించుకున్నా మా? వ్యక్తిగత రక్షణ పరికరాలు సరిగా ధరించామా?, ఎ ర్తింగ్ ఏర్పాటు సరిగ్గా ఉన్నదా? అని, పని చేసే ప్రదేశం లో ఇతర ప్రమాదాలు లేవా? డబుల్ ఫీడింగ్ లేకుండా జా గ్రత్తలు తీసుకున్నామా?, టీమ్ సభ్యులందరూ అప్రమ త్తం గా ఉన్నారా? పనికి అవసరమైన పరికరాలు సుర క్షితంగా ఉన్నాయా? అని నిర్ధారించుకోవడం,ఈ నియమం ద్వారా ప్రమాదాలను తగ్గించడం, సిబ్బంది ప్రాణాలను రక్షించ డం, విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సురక్షితంగా ని ర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్ర తి ఉద్యోగి ఈ నియ మాన్ని కచ్చితంగా పాటించాలనే ది శ గా టిజీ ఎన్పీడీ



సీఎల్ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చె ప్పారు. భద్రతా నియమాలు పాటించడం ద్వారా విద్యు త్ ప్రమాదాలను నివారించవచ్చువచ్చని వినియోగదారు లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ‘ఒక్క నిమిషం ఆలో చన – జీవితాంతం భద్రత” అనేది టిజి ఎన్పీడీసియల్ “వన్ మినిట్ రూల్” ప్రధాన సందేశమని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంఎల్ఏ దొంతి



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి శంకుస్థాపనలు చేసి భూమి పూజ నిర్వహించారు. సాయిరెడ్డి పల్లి, తోపనపల్లి, మడిపల్లి గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సాయిరెడ్డిపల్లి గ్రామంలో ఎంఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో రూ.12లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్‌వాడీ భవనానికి ఎంఎల్ఏ భూమి పూజ చేసి పనులను ప్రారంభి చారు. చిన్నారుల విద్యాభివృద్ధికి, గ్రామీణ మహిళల సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే తోపనపల్లి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ రూ.10లక్షల ఎంఎన్ఆర్ఈజిఎస్ నిధు లతో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలి పారు. మడిపల్లి గ్రామంలో రూ.20లక్షల నిధు లతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి భూమి పూజ నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరు గైన పరిపాలనా సేవలు అందించేందుకు ఆధు నిక వసతులతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్య క్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సాయికృష్ణ, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామ లింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మనబోయిన రమేష్, వివిధ గ్రామాల సర్పచ్‌లు, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలి

పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ :** ఆరుగాలం కష్టపడి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి రైతులు పండించిన పంటలను ప్రభుత్వం సకాలంలో ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని భార తీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు పడు తున్న బాధలు వర్ణణాతీతమని, రైతు రాజ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో దారుణంగా గాలులు వీస్తూ భారీ వర్షాలు పడి కళ్ళాలలోనే వడ్లు మొక్కజొన్న చేతికి అందిన పంటలు తడిసి ముద్దవ్వడం, కొన్ని ప్రాంతాల్లో కొట్టుక పోవడంతో రైతులకు కన్నీళ్లే మిగిలాయన్నారు. అనేక గ్రామాలలో ఐకెపి సెంటర్లలో ధాన్యం రాశులపై టార్పా లిన్ కప్పిన క్రింది నుండి వర్షపు నీరు చేరి ధాన్యమంత తడిస్తే రైతులు తీవ్ర ఆవేదనకు గురౌతున్నారన్నారు. సొంత పెట్టుబడి లేని రైతులు ఎన్నో ఇబ్బందులు పడి అప్పులు చేసి ఎన్నో ఆశలతో పంటలు పండిస్తే ప్రభుత్వ సకాలంలో కొనకపోవడం, అకాల వర్షాలు రావడం తో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ధన్య రాశుల వద్ద రాత్రింబగళ్ళు ఉంటున్న కొందరు రైతులు మనస్థాపానికి గురై, మరికొందరు ప్రమాదాలకు గురై కల్లాల వద్దనే ప్రాణాలు కోల్పోతుంటే వారి కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు. మరణించిన కుటుం బాల వారికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేసియో చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వర్షాలకు తడవకుండా ప్రతి గ్రామంలో పక్కాగా కల్లాల షెడ్లు నిర్మించాలని, రైతు సమస్యలను యుద్ధ ప్రాతిపదికగా పరిష్కరించ కుంటే రైతాంగ ఆగ్రహానికి గురికావలసి వస్తుందని వెంకట్రా ములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కాళోజీ గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన కార్పోరేటర్

పల్లం పద్మ రవి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలో నూత నంగా నిర్మించిన కాళోజి గ్రంథా లయం భవనంను కార్పొరేటర్ పల్లం పద్మ రవి గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకా రులు, ప్రజాకవి, పద్మ విబూషన్ శ్రీ కాళోజి నారాయణ రావు పేరు మీద ఈ యొక్క గ్రంథాలయం ప్రారంభిం చడం చాలా గొప్ప విషయమని కాళోజి సాహిత్యం, వారు తెలంగాణ కోసం చేసిన సేవలు తర్వాత తరా లకు ఆదర్శంగా ఉండాలని వారి పేరును పెట్టడం జరిగిందన్నారు. అలాగే కీ.శే ఇయ్యంకి వెంకటరమణయ్య చేపట్టిన గ్రంథాలయం ఉద్యమం క్రమంగా దేశమంతటా వ్యాపించి ప్రజలందరూ చైతన్య వంతులు అయ్యారు. హైదరాబాద్‌లో తొలి గ్రంథాల యాన్ని 1872లో సోమసుందర మొదలియార్ సికింద్ర బాద్‌లో ఏర్పాటు చేశారు. పుస్తకం అంటే ఒక హస్త భూషణం, గ్రంథాలయం అంటే ఒక దేవాలయంతో సమానమని, ప్రజలందరూ ఈ యొక్క గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీ ధర్‌రావుల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, మాజీ కార్పొరేటర్ నాగ పురి కల్పనా సంజయ్, స్థల దాతలు ఆకారపు శశిధర్ అండ్ బ్రదర్స్, పరదేశి రాజేష్, చిలువేరు రవీందర్, పోరండ్ల ఓం ప్రకాష్, ఊరుగొండ సతీష్, ఆడేపు బిక్ష పతి, కివి స్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్, బ్రిలియంట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బండి అవినాష్, ఆర్‌పిలు, అంగన్‌వా డీలు, డివిజన్ పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో విరాళాలు ప్రకటించిన దాతలు కీ.శే ఉబ్బాని సత్యనారాయణ కుటుంబ సభ్యులు 50వేలు, పోరండ్ల ఓం ప్రకాష్ రూ.25వేలు, ఊరుగొండ సతీష్ , ఆడెపు బిక్షపతి, కొండా రాజు రోజువారీ దినపత్రికలు, పాల కుర్తి సంపత్ 6 ఫ్యాన్లు, వాటర్ ఫ్రిడ్జ్, తరాల రాజమణి, కళావతి, నాగమణి కూలర్‌లు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. దాతలందరిని స్థానిక కార్పొరేటర్‌లు, పెద్దలు అభినందించారు.

## యశోదలో 102 ఏళ్ల వృద్ధురాలికి శస్త్రచికిత్స విజయవంతం

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**వయస్సులో సంబంధం లేకుండా నిపుణుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తే వారు మళ్లీ సాధారణ జీవి తం గడపవచ్చని ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ వివేకానంద భీమిశెట్టి తెలిపారు. గురువారం నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన 102 ఏళ్ల వృద్ధురాలు సత్యమ్మకు నడుము శస్త్రచికిత్స విజ యవంతం చేసిన సందర్భంగా నగరంలోని యశోద ఆసుపత్రిలో వివరాలు వెల్లడించారు. కుడి నడుము భాగం విరిగి (ఐటి ఫ్రాక్షర్) తీవ్ర గాయంతో చేరిన వృద్ధురాలికి వృద్ధాప్య సమస్యలు ఉన్నప్పటికీ సవాలుగా తీసుకుని సర్జరీ చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు ఆమెను నడిపించామని , రెండు వారాల్లోనే ఆమె కోలుకుని తన ప నులు తాను చేసుకునే స్థాయి చేరుకున్నారని పేర్కొ న్నారు. సరైన చికి త్స తోడైతే ప్రాణాపాయం నుంచి బయటపడవ చ్చని నిరూపించడం జ రిగిందన్నారు. ప్రస్తుతం ఆమె స్వగ్రామంలో పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో సీని యర్ మేనేజర్ సుధీర్ రడ్డి, శ్రావణ్ తదితరులున్నారు.

## సింగిల్విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎల్లారెడ్డిపేట సొసైటీ సింగిల్విండో చైర్మన్‌గా గుండారపు కృష్ణారెడ్డి అధికారికంగా భాధ్యతలు స్వీకరించారు.సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చార్జీ తీసుకున్నారు.ఈ సందర్భంగా సొసైటీ డైరక్టర్లు సిబ్బంది హాజరై నూతన చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలి పారు.రైతులకు మెరుగైన సేవలు చేస్తనని అందుకు ఎల్లవేళల కృషి చేస్తానని సహకార సంఘం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని మీడి యాతో మాట్లాడారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని అన్ని గ్రామాల రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని ఉరుములు,మెరుపులతో కూడిన వర్షసూ చనలు ఉన్నాయని ఎల్లారెడ్డిపేట వ్యవసాయఅధికారి రాజశేఖర్ గురువారం మీడియా ప్రకటన విడుదల చేశారు.ఆదిలా బాద్,నిర్మల్,కామారెడ్డి,అంతటా భారివర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రానున్న రెండు రోజులలో అప్రమత్తంగా ఉండాలని వడ్లపై టార్ఫలిన్లు పరుచుకోవాలని అన్నారు.ఆసిఫాబాద్,రాజన్నసి రిసిల్లా మీదుగా వర్షాలు విస్తరించి ఉండటం వలన జాగ్రత్తగా ఉండాలని ఎత్తైన చెట్లవద్ద నిలకడగా ఉండవద్దని జాగ్రత్తలు చెప్పారు.

## నిబంధనలు పాటించని ఓక్లే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా , విద్య ప్రమాణాలను తుంగలో తొక్కుతున్న ఓక్లే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి జి. శారద కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం,ఎన్ఎస్.యు.ఐ, రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రామగుండం మండలం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని జనగామ శివారులో రంగు రంగుల కరపత్రాలతో,హంగు ఆర్భాటాలతో, లేనివి ఉన్నట్టుగా , పారిశ్రామిక ప్రాంత ప్రజలను ఆకర్షించే విధంగా, ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న, ప్రభుత్వ నిబంధనలు పాటించని ఓక్లే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని విద్యార్థి సంఘాలుగా కోరగా సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్నకొండ సాయి ఆజాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.